క్లుప్తంగా

బాబు షూరిటీ - మోసం గ్యారెంటీకి హాజరుకండి

కలకడ : మండలంలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమానికి మండలంలోని అందరు వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, హాజరు కావాలని వైఎస్సార్ సీపీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి కోరారు. శనివారం మధ్యాహ్నం కలకడ శ్రీనివాసులురెడ్డి భవనంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో వివిధ పార్టీ పదవులను పొందిన వారిని ప్రత్యేకంగా సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు సహాయ పరికరాలకు పేర్లు నమోదు

పీలేరురూరల్ : దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ పరికరాల గుర్తింపు కార్యక్రమంలో 134 మంది నమోదు చేసుకున్నట్లు వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లా విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత ప్రభుత్వ కృత్రిమ అవయువాల తయారీ సంస్థ (ఏఎల్ఐఎంసీవో) ఆధ్వర్యంలో సహాయ పరికరాల గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 134 మంది నమోదు చేసుకున్నారని, వీరికి సెప్టెంబర్ నెలలో పరికరాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో జి. శివశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ పరికరాల శిబిరానికి స్పందన

గుర్రంకొండ : మండల కేంద్రమైన గుర్రంకొండలో నిర్వహించిన ఉచిత వికలాంగ పరికరాల శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాన్పూర్‌కు చెందిన సామాజికాధారిత సంస్థ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా శారీరక, మానసిక వికలాంగులకు అవసరమైన పరికరాలను, యంత్రాలను ఉచితంగా పంపిణీ చేసేందుకుగానూ దరఖాస్తులు స్వీకరించారు. ఎవరెవరికి ఏలాంటి పరికరాలు అవసరమో శిబిరం వివరాలు సేకరించి వారి డేటా మొత్తం నమోదు చేసుకొన్నారు. త్వరలోనే వీరందరికి ఉచితంగా వికలాంగ పరికరాలు పంపిణీ చేస్తారని సంస్థ ప్రతినిధులు శ్రీధర్, చైతన్య తెలిపారు. కార్యక్రమంలో ఏఓ బ్రహ్మానందరెడ్డి, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లెలో వర్షం


మదనపల్లె సిటీ : మదనపల్లెలో శుక్రవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. వాతావరణం చల్లబడిపోయింది. ఇటీవల ఉదయం ఎండలు, సాయంత్రం వర్షాలు కురుస్తున్నారు పట్టణంలోని కదిరిరోడ్డు, ప్రశాంత్‌నగర్, శ్రీకృష్ణా సర్కిల్, బెంగళూరు బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, ఎంఎల్ఎల్ ఆస్పత్రి, నిమ్మనపల్లె క్రాస్, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో వర్షానికి నీరు రోడ్డులపై భారీ ఎత్తున నిలిచిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. మురుగుకాలువలు లేకపోవడం, కాలవలు చిన్నగా ఉండటంతో వర్షపునీరుతో పాటు మురుగునీరు రోడ్డులపై పొంగిపొర్లింది. దుర్వాసకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్లు మడుగుల్లా తయారవుతున్నాయి.

నూతన వధూవరులకు ఆశీర్వాదం



కలకడ : మండలంలోని కోన పంచాయతీకి చెందిన వట్టం చంద్రశేఖర్‌రెడ్డి–చంద్రకళ దంపతుల కుమారుడు రేవంత్‌రెడ్డి (వరుడు)–కోడలు అపర్ణలను పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. పీలేరు ఎస్‌యంఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకకు హాజరైన పీలేరు మాజీ ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. కోన సర్పంచ్ జల్లా. రాజగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాదవరెడ్డి, హరినాథరెడ్డి, కత్తిరమణ, యంపిబాషఖాన్,సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

వెండి అభిషేకం చెంబు, త్రిశూలం వితరణ



వెండి అభిషేకం చెంబు, త్రిశూలం అందజేస్తున్న శ్రీనివాసచారి కుటుంబ సభ్యులు

తంబళ్లపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామికి వెండి అభిషేకం చెంబు, అమ్మవారికి ఇత్తడి త్రిశూలం భక్తులు వితరణగా ఇచ్చారు. పెద్దతిప్పసముద్రం మండలం రంగసముద్రానికి చెందిన శ్రీనివాసచారి,నాగరత్నమ్మ దంపతులు శుక్రవారం మల్లయ్యకొండ స్వామిని దర్శించుకున్నారు. 149 గ్రాముల వెండి అభిషేకం చెంబు రూ.15,855 విలువ,రూ.1500 విలువ చేసే ఇత్తడి త్రిశూలాన్ని వితరణగా ఇచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు దాతలకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈఓ మునిరాజు, కొండ కిట్టలు వారి దాతృత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు అమరీష్‌కుమార్, సరస్వతి, అశోకాచారి పాల్గొన్నారు.

వరలక్ష్మీ..నమోస్తుతే

- వరాల తల్లికి వైభవంగా పూజలు
- భక్తిశ్రద్ధలతో వేడుకున్న మహిళలు
- భక్తులతో ఆలయాలు రద్దీ

మదనపల్లె సిటీ : వరాలిచ్చే దేవత వరలక్ష్మిమాతకు భక్తులు మనసారా పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా వరాల తల్లి శ్రీ వరలక్ష్మిదేవికి ఇళ్లల్లోనూ, ఆలయాల్లోనూ మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో ఉదయం , సాయంత్రం అమ్మవారి వ్రతం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పూజలు చేశారు. స్థానిక రెడ్డప్పనాయుడు కాలనీలో వరలక్ష్మివ్రతం నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. వేదపండితులు లక్ష్మణ, అమర, బాలాజీలు పూజావ్రత విధానాలు వివరిస్తూ కార్యక్రమాన్ని పూర్తి చేయించారు. అలాగే స్థానిక కోర్టు ఆవరణంలో అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని నిమ్మకాయలతో దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో లలితత్రిపురసుందరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక దిగువకమ్మపల్లెలో వెలసిన మారెమ్మ ఆలయంలో అమ్మవారిని స్వర్ణవర్ణ కవచధారిగా అలంకరించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక బెంగుళూరురోడ్డులోని యోగభోగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సిటీఎం రోడ్డులోని రాజరాజేశ్వరి ఆలయం, చిత్తూరురోడ్డులోని కనుమలో గంగమ్మ ఆలయం, సీటీఎంలోని నలవీరగంగాభవానీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లలోని అమ్మవారి ప్రతిమలు పెట్టి ప్రత్యేక అలంకరణలో చేసి పూజలు నిర్వహించారు.

పీలేరులో..

పీలేరు : స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో, మండలంలోని అగ్రహారంలో వెలసిన అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రత పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతం చేపట్టారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, తమ పిల్లకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే పీలేరు పట్టణంలోని శ్రీ సీతారామాలయం, శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాలమ్మ ఆలయం, శ్రీ కన్యకాపరమేశ్వరి, కోటపల్లె శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, వెంకటాద్రి ఇళ్ల వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం , మదనపల్లె మార్గంలోని చెన్నకేశవస్వామి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. అలాగే పలుచోట్ల పుట్టకు పూజలు చేశారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ వరలక్ష్మీ దేవి వ్రతాన్ని మహిళలు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. చెర్లోపల్లెలో వెలసిన సంతానదేవత శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. అమ్మవార్లను రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వ్రతంలో పాల్గొనడం విశేషం. ఈసందర్భంగా ఇళ్లలో పూర్ణకుంభాలు ఏర్పాటు చేసుకొన్నారు. పసుపుముద్దతో వరలక్ష్మీదేవి ప్రతిమను ప్రతిష్టించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. ముత్తైదువలకు చీరెసారెలతో పుసుపు, కుంకమలు,గాజులతో వాయినాలు ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డెమ్మకొండ ఈవో మంజుల, అర్చకులు కిరణ్‌కుమార్‌శర్మ, శివస్వామి, భక్తులు పాల్గొన్నారు.

నల్లవీర గంగా భవానికి కానుకలు సమర్పణ

కలికిరి(వాల్మీకిపురం): వాల్మీకిపురం పట్టణ పరిధిలో వెలసిన శ్రీ నల్లవీర గంగాభవాని అమ్మవారికి దాతలు కానుకలు సమర్పించినట్లు ఆలయ ధర్మకర్త మొర్రం రెడ్డి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన చింతల రామిరెడ్డి అమ్మవారికి బంగారు తళిబొట్టు, మాజీ సర్పంచ్ నీళ్ల భాగ్యలక్ష్మీ.నీళ్ళ భాస్కర్ దంపతులు అమ్మవారికి ఊరేగింపు గొడుగును అందచేశారు. ఈ సందర్భంగా దాతల పేరుతో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి అర్చకులు ఆశీర్వదించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహాయసహకారాలు మరువలేనివని ఆలయ ధర్మకర్త అన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

కలికిరి : శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు ఆనవాయితీగా వరలక్ష్మీవ్రతం పర్వదిన్ని పురస్కరించుకుని గ్రామ దేవత ఎల్లమ్మ, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎల్లమ్మ ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు, అమ్మవారి లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. అలాగే పలువురు భక్తులు ఇంటిలోనే లక్ష్మీదేవి ప్రతిమలను ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వాల్మీకిపురంలో...

కలికిరి(వాల్మీకిపురం) : వాల్మీకిపురం మండల వ్యాప్తంగా శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతం నోములను అర్చకులు నోయించారు. అలాగే తమ ఇండ్లలో లక్ష్మీదేవి ప్రతిమలను ఏర్పాటు చేసుకుని అమ్మవారికి పిండివంటలు, పండ్లు, ఫలహారాలు, కానుకలు సమర్పించి విశేష అలంకరణ, పూజలు చేశారు. ఉపవాసాలు ఆచరించి నోములు నోచుకున్నారు.

కలకడలో..

కలకడ : మండలంలోని అనేక గ్రామాలలో శనివారం భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. నాగుల చవితి, వరలక్ష్మి వ్రతం పండగను పురస్కరించుకుని ఇంటిలో ప్రత్యేక పూజలు, పుట్టలకు పూజలు చేశారు. పుట్టలో పాలుపోసి, నాగుల పుట్టచుట్టూ దారం చుట్టి, పసుపు, కుంకుమపెట్టి పూజలు చేశారు.



పీలేరు : యల్లమంద క్రాస్ వద్ద పుట్టకు పూజలు చేస్తున్న మహిళలు



వాల్మీకిపురం నల్లవీరగంగాభవాని ఆలయ ధర్మకర్తకు గొడుగును అందజేస్తున్న దాతలు



గుర్రంకొండ: చెర్లోపల్లెలోని రెడ్డెమ్మతల్లి ఆలయంలో..



పెద్దతిప్పసముద్రం : సత్యనారాయణ స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు



కలకడ : గోపాలపురంలో పుట్టకు పూజలు చేస్తున్న భక్తులు



తంబళ్లపల్లె : అష్టలక్ష్మియాగంలో టీఎన్ కుటుంబీకులు



కేవీపల్లె: గుడ్రెడ్డిగారిపల్లెలో పుట్టకు పూజలు



మదనపల్లె: స్వర్ణ కవచ అలంకరణలో మారెమ్మతల్లి



మదనపల్లె: గాజుల అలంకరణలో కోర్టులో గంగమ్మ



వాల్మీకిపురం : విశేష అలంకరణలో మహాలక్ష్మీదేవి



బి.కొత్తకోట: ప్రత్యేకాలంకరణలో ఏనుగుమలమ్మ

కేవీపల్లెలో..

కేవీపల్లె : మండలంలోని పలు గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేపట్టారు. శ్రావణ శుక్రవారంను పురష్కరించుకుని మహిళలు శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను రక్షించాలని, సుఖ శాంతులు కలగాలని పూజించారు. అలాగే గ్రామ సమీపంలో పుట్టలకు ప్రదక్షిణలు నిర్వహించి నాగదేవతలకు పూజలు నిర్వహించారు. ప్రసాదాలు పంపిణీ చేశారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : మండలంలో శుక్రవారం శ్రీవరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక శ్రీ కోదండరామాలయంలో టీఎన్ కుటుంబీకులు టీఎన్ హర్షారెడ్డి, శ్రీలతరెడ్డి దంపతులు వరలక్ష్మివ్రతాన్ని నిర్వహించారు. వేదపండితులచే అష్టలక్ష్మి యాగాన్ని చేశారు. అనంతరం టీఎన్ కుటుంబీకులు మల్లయ్య కొండను సందర్శించారు. ఈఓ మునిరాజ, కొండకిట్ట పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో ఏనుగు మల్లమ్మ

బి.కొత్తకోట : మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై వెలసిన ఏనుగుమల్లమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, కార్యక్రమాలను నిర్వహించారు. వరలక్ష్మి వత్రం పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

సత్యనారాయణ స్వామికి పంచామృతాభిషేకం

పెద్దతిప్పసముద్రం : శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా స్థానిక శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహానికి శుక్రవారం పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు మణికంఠ శర్మ, మంజునాథ్ శర్మలు స్వామి వారి ప్రతిమకు సుందరంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో ఆచరించారు.

ములకలచెరువులో..

ములకలచెరువు : మండలంలోని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేపట్టారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని మహిళలు అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను రక్షించాలని, సుఖ శాంతులు కలగాలని పూజించారు. అలాగే పుట్టలకు ప్రదక్షిణలు నిర్వహించి పూజలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురికి పదవులు

పీలేరు (వాల్మీకిపురం) : వైఎస్సార్‌సీపీలో వాల్మీకిపురం మండలంలో పలువురికి వివిధ విభాగాల్లో పదవులు కల్పించినట్లు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పదవులు పొందినవారికి నియామక పత్రాలు అందజేశారు. పదవులు పొందిన వారి వివరాలిలావున్నాయి. శ్రీధర్‌రాయల్, నీళ్ల భాస్కర్, మద్దెల రవీంద్ర, నల్లంకి నాగేంద్ర, విక్రమరెడ్డి, ఇండ్లూరి చిన్నరెడ్డెప్ప, పారేశు ఓంప్రకాష్, రాంపల్లె రమేష్‌బాబు, మునర మోహన్‌రెడ్డి, యర్రకొండ్రెడ్డిగారి ధనుంజయరెడ్డి, గుమ్మడి నాగార్జున, మల్లిగారి వెంకటస్వామి, శివారుపల్లె సుదాకర్, పూల శ్రీనివాసులు, చింతల వెంకటరమణారెడ్డి, పెద్దెప్పన్నగారి లోకేష్‌కుమార్‌రెడ్డి, గంగాపురం, నాగార్జునరెడ్డి, ఫారుఖ్‌ఖాన్, జెర్రిపాటి విజయ్‌కుమార్, ఎద్దురెడ్డి అర్జున్‌రెడ్డి, షేక్ ఇబ్రహీం, గంగాపురం నాగేంద్ర, కలిచెర్ల నాగేశ్వరనాయుడు, చింతల రమణారెడ్డి, గంగిరెడ్డిగారి సరేష్‌కుమార్‌రెడ్డి, చింతపర్తి చెంగల్‌రెడ్డి, చింతపర్తిరవీంద్రనాథరెడ్డి, బత్తల రెడ్డెప్ప, ఎర్రగోళ్ల వెంకటరమణ, బండరాజబాబు, పలవలి కిరణ్‌కుమార్, నల్లంకి చంద్రశేఖర్, గుండ్లూరి మనోజ్‌కుమార్, నల్లంకి సుమలత, మర్రిపాటి గోవర్ధన్, చింతపర్తి వసంతకుమార్‌రెడ్డి, పులి రమేష్ కుమార్‌రెడ్డి, బిడ్డల కేశవరెడ్డి, చింతపర్తి అశోక్‌కుమార్‌రెడ్డి, బొగ్గల ఆనంద్, కందూరి రాజన్న, పులి శివకుమార్‌రెడ్డి, రేగంటి అశోక్‌కుమార్‌రెడ్డి, తిక్కా బాలకృష్ణ, రాంపల్లె రామనాథం, జడ గంగులప్ప, షేక్ ముబారక్ బాషా, నారే వెంకటరెడ్డి, శ్రీరత్న, కలికిరి వేణుగోపాల్‌రెడ్డి, నల్లంకి రాంమోహన్, గుల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, గల్లా రాజేష్‌కుమార్, పాన్నా ప్రభాకర్, పుత్ర సురేంద్ర, షేక్ సైపుల్లా, ఆవుల ఆనంద్, చిన్నప్పగారి రామచంద్రారెడ్డి, వేముల వెంకటరమణ, సయ్యద్ సాహెబ్‌వలి, కాయల రజినికుమార్, మంచూరి సుధాకర, చింతల రమణారెడ్డి, యర్రా సామిరెడ్డి, ఉప్పు నాగరాజ, రామిశెట్టి చలపతి, పులి సురేంద్రరెడ్డి, దూతుల ఆనంద్, పాలిరెడ్డిగారి వెంకటరమణారెడ్డి, సద్దల రంజిత్‌కుమార్, సవరాల సాయిభవాని, లక్ష్మీదేవి కరమల కృష్ణమోహన్, కొప్పల రెడ్డెప్ప, భార్గవ్, గుండ్లూరి జగదీష్, హరీష్, స్వాతి, మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణ, బిడ్డల వెంకటరమణారెడ్డి, బండా చంద్రశేఖర్, మంగళ శివశంకర్, కురబలకోట వెంకటరమణ, రామాంజులు, బొగ్గల ఈశ్వరయ్య, కాశీరావుపేట రఘు, తెదుదూరి రమణయ్య, మూని రమేష్, వినోద్‌కుమార్, ఆర్‌ఎం. ఆషార్‌ఖతీర్, విలియం శ్యాంసుందర్, దేవట్ల చరణ్‌తేజ్, పి.వి. రామకృష్ణారెడ్డి, షేక్ అలి, వి.ఎ. ఇలియాజ్, భోజనపు ఈశ్వరయ్య, సుంకరపు వేణుగోపాల్, తబ్జుల్లా రాజేష్, రేగంటి శ్రీనివాసరెడ్డి, సోమిశెట్టి సుబ్రమణ్యం, వై.వి. శ్రీనివాసులుశెట్టి, బేల్దరి శ్రీనివాసులురెడ్డి, ఇర్రి నాగప్ప, నల్లంకి రేఖ, ఓ.జి. మల్లయ్య, బండ శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాసులు, మిట్టపల్లె నరసింహారెడ్డి, పలుపు మల్లికార్జున, బూడుపు శ్రీనాథ్, మూరే సవాల్‌ద్వారకనాథరెడ్డి, కాల్వ నరేంద్రరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, యల్లారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, హరినాథ్, బండా నరసింహులు, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, దానప్ప, చింతల వెంకటరమణారెడ్డి, రాయదుర్గం శివ, అండేరెడ్డి కేశవ, తిక్కా లవకుమార్ పదవులు పొందిన వారిలో ఉన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

- నిమ్మనపల్లె ఘటన దురదృష్టకరం
- డీఎస్పీ మహేంద్ర



మదనపల్లె రూరల్ : మదనపల్లె డివిజన్‌లోని ప్రైవేటు స్కూల్స్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల భద్రత కోసం తగిన చర్యలు చేపట్టాలని డీఎస్పీ మహేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గురువారం నిమ్మనపల్లెలో ప్రైవేట్ స్కూల్ బస్సు కింద నాలుగేళ్ల బాలుడు దివాకర్ పడి మృతి చెందిన సంఘటన దురదృష్టకరమన్నారు. ఆ బస్సులో అటెండర్ ఉండి ఉంటే ఇలాంటి దురదృష్టకర సంఘటన జరిగి ఉండేది కాదన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలకు, విద్యార్థుల, భద్రత వాహనాల నిర్వహణపై పాటించవలసిన నిబంధనలతో నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను తరలించే ప్రతి స్కూల్, కాలేజ్ వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఆర్‌సీ ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. ప్రతి వాహనంలోనూ ఎమర్జెన్సీ డోర్, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ సీసీ కెమెరాల నిఘ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని వాహనాలలో తప్పనిసరిగా ఒక అటెండర్ (క్లీనర్) ఉండాలన్నారు. అమ్మాయిలు వున్న స్కూల్, కాలేజ్ లకు ఖచ్చితంగా మహిళా అటెండర్‌ను నియమించుకోవాలన్నారు. మైనర్లుగా ఉన్న వారిని డ్రైవర్ అటెండర్లుగా విధులలో చేర్చుకోవద్దన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్, అటెండర్ల పనితీరుపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారిచే తనిఖీ చేయించుకోవాలన్నారు. వాహనాలను అతివేగంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి నడుపుతున్నట్లు తమ దృష్టికి వస్తే,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ దిశగా విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలను పాటించని యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలుతీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మదనపల్లె సిటీ : మదనపల్లె విద్యుత్‌శాఖ పరిధిలోని సీటీఎం, కొత్తవారిపల్లె, పోతబోలు, శానిటోరియంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

పీలేరు రూరల్ : పీలేరు పట్టణంలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సచివాలయ ఉద్యోగిని బెదిరించిన వారిని అరెస్టు చేయాలి

మదనపల్లె సిటీ : అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం, శుభవరం సచివాలయంలో పని చేసే ఉద్యోగి సామ్యపై బెదిరింపులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలని గ్రామ,వార్డు సచివాలయ ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు డిమాండ్ చేశారు. సచివాలయంలోకి వచ్చి సామ్యను బెదిరించి కారులో ఎక్కించారని సహచర ఉద్యోగులు అడ్డుకోవడంతో పారిపోయారన్నారు. వారిని కఠినంగా శిక్షించాలన్నారు.సచివాలయ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల కావాలని ప్రార్థనలు



బోదేషావలి దర్గాలో ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పీలేరు : ఎలాంటి సంబంధం లేని అక్రమ మద్యం కేసులో అరెస్టు చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శుక్రవారం స్థానిక మదనపల్లె మార్గంలో బోదేషావల్లి దర్గాలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షాకీర్, మసూద్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధిగా ఉన్న ఎంపీని అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. ఎంపీ కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్, ఉదయ్, దావూద్, మునీర్, కాలనీ చిన్న, వెంకటరమణారెడ్డి, యల్లప్ప, సునీల్, రియాజ్, దీపు, రమేష్‌రెడ్డి, సురేంద్రనాథరెడ్డి, విజయ్, ఉబేదుల్లా, ఇస్మాయిల్, ఆబీద్, రిజ్వాన్, సి.కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మి వ్రతంతో సకల శుభాలు



వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న పండితులు



విజయభాస్కర్ చౌదరిని సత్కరిస్తున్న అర్చకులు

కురబలకోట : శ్రావణ మాసంలో శుక్రవారం జరిగిన వరలక్ష్మి వ్రతం సకల శుభాలను ఇస్తుందని అంగళ్లులోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ చాన్సలర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి అన్నారు. రెడ్డెప్పనాయుడు కాలనీలో ఘనంగా జరిగిన వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వర అంటే శ్రేష్టమైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి రంగాలలో శ్రేష్టతను కోరుకుంటారన్నారు. వరలక్ష్మి దేవి ధనం, ధాన్యం, కీర్తి మొదలైన భౌతిక సంపదలనే కాకుండా ఉత్సాహం, ఉల్లాసం, ఆనందం లాంటి మానసిక సంపదలను కూడా అనుగ్రహిస్తుందన్నారు. శ్రావణ మాసంలో చాలా మంది హిందువుల గృహాలు దేవాలయాలుగా మారతాయన్నారు. ప్రతి ఏటా ఈ వ్రతాన్ని కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రెడ్డెప్పనాయుడు కాలనీ అభివృద్ధికి రూ. 5 లక్షల విరాళాన్ని ఆయన ప్రకటించారు. త్రిబుల్ ఆర్ ప్రెసిడెంట్ నాదేళ్ల ద్వారకనాథ్, విద్యా సాగర్ తదితరులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మొలకవారిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు

కురబలకోట : జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేవని అదే కూటమి పాలనలో పథకాల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారని జెడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంజి. భూదేవి, రెడ్డికుమారి, సర్పంచ్ సుక్కాసుజాత, యాసానుల్లా, త్రివేణి, స్టేషన్ మనోహర్, మదుసూధన్ రెడ్డి, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందరెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, ముద్ర దామోదర్ రెడ్డి, ఫజరుల్లా, నక్కా రమాదేవి, పద్మనాభరెడ్డి, రాజశేఖర్ విమర్శించారు. శుక్రవారం మొలకవారిపల్లె, కురబలకోట గ్రామాల్లో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. చంద్రబాబు మోసాల గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక మరో వైపు అబద్ధాలతో సీఎం అయిన చంద్రబాబు నైజాన్ని గడప గడపకు చాటి చెప్పాలన్నారు. కూటమి పాలనలో అర్హులకు కూడా పథకాలు అందలేదన్నారు. సూపర్ సిక్స్‌పై నమ్మకం పోయిందన్నారు. కొత్తపింఛన్లు ఇవ్వడం లేదన్నారు. జగనన్న పాలనలో మాత్రమే తంచనుగా పథకాలు వచ్చేవని జనం చెబుతున్నారన్నారు. పార్టీలకు అతీతంగా జగన్ పథకాలను అమలు చేశాడన్నారు. పిచ్చల వాండ్లపల్లె గోపి, సోమిరెడ్డి, మోహన్, మొలక గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, ప్రణీత్,ఆది,సుధీర్ రెడ్డి, ఎస్‌బీఆర్ భాను, సిద్దల ఉత్తమరెడ్డి, సిద్దల కిరణ్, నాహీరా, హసన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో వేధింపులు



లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద కొబ్బరి కాయలు కొడుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

పెద్దమండ్యం : లిక్కర్ కేసులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కుటుంబాన్ని రాజకీయ కక్షతో కూటమి ప్రభుత్వం వేధిస్తోందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఎంపీ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని పాపేపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిథున్‌రెడ్డి విడుదల కోసం ఈ సందర్భంగా నూటొక్క టెంకాయలను కొట్టారు. మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. లిక్కర్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకున్నా కక్ష పూరితంగా కూటమి ప్రభుత్వం ఎంపీని ఇబ్బందులకు గురి చేసారన్నారు. సర్పంచులు పీరాంబి, సోదనపల్లె బాష, సుధాకర్‌నాయుడు, ఎంపీటీసీలు బోడుమాని గీత, మండల కన్వీనర్ కన్నపుపెద్ద రెడ్డెప్ప రెడ్డి, మొగల్ చాంద్‌బాషా, సుబ్బారెడ్డి, కోసూరి రామకృష్ణ, గుర్రం రామచంద్ర, కేశవ, మధు, రమణారెడ్డి, గల్లా నరసింహులు, గుర్రం నరసింహ, గందోడి షబ్బీర్, వీరాంజనేయనాయుడు పాల్గొన్నారు.